06 SEP 2020 ANDHRA JYOTHI

## ఇంటి వద్దే వృద్ధులకు కరోనా పరీక్షలు



కరోనా పరీక్ష నిర్వహిస్తున్న వైద్యుడు, చిత్రంలో మంత్రి మల్లాడి

యానాం, సెప్టెంబరు 5: పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా 60ఏళ్ల దాటిన వృద్ధులు, పదేళ్లలోపు చిన్నారులకు ఇంటి వద్దే కరోనా పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. పుదుచ్చేరిలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన కరోనా పరీక్షలను మల్లాడి, ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. హోంఐసోలేషన్‌లో ఉన్న కొవిడ్ బాధితులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పుదుచ్చేరి డెవలెప్ మెంట్ కమిషనర్ అన్బురుష్, ఆరోగ్యశాఖ కార్యదర్శి, కలెక్టర్ అరుణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

### బెల్లపు ఊట ధ్వంసం

యానాం, సెప్టెంబరు 5: లంక భూముల్లో నిల్వ ఉంచిన బెల్లపు ఊటను యానాం, ఆంధ్ర పోలీసులు ధ్వంసం చేశారు. యానాం ఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో సీఐ గూటం శివగణేష్, కోస్టల్ ఎస్ఐ శేరు నూకరాజు గోదావరి లంక భూముల్లో దాడులు నిర్వహించి బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీ, అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దాడుల్లో ముమ్మిడివరం ఎక్సైజ్ సీఐ నాగవళ్ళీ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు ఇప్పించాలని నిరసన

యానాం, సెప్టెంబరు 5: స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం వద్ద శనివారం జీతాలు ఇప్పించాలని శారదా విద్యా నివేతన్ ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది నిరసన చేపట్టారు. ఏడో వేతన సంఘ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ఏకు వినతిపత్రం అందజేశారు. పాఠశాల ప్రతినిధులు చిక్కాల వెంకటేశ్వరరావు, చింత వెంకన్న, మేడిద మహాలక్ష్మి, కందుకురి సురేష్‌కుమార్, ఎస్ఎస్‌జీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

ENADU 06 SEP 2020

## మురుగునీటి ముట్టడితో ఇక్కట్లు



సిద్ధార్థనగర్‌లో నీట మునిగిన శ్మశాన వాటిక

తాళ్లరేవు, న్యూస్‌టుడే: యానాంలోని కురసాంపేటలోని మురుగు కాలువలు పొంగుతుండడంతో మండలంలోని సిద్ధార్థనగర్, చెక్కా వారిపేట, రామచంద్ర, ఇందిరమ్మ కాలనీలు మురుగునీటిలో మునిగిపోయాయి. యానాం, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగు సమస్యకు మోక్షం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. యానాం కురసాంపేటలో డ్రైనేజీకి వేసిన అడ్డుకట్టలు తొలగించి, అత్రేయ గోదావరిలోకి మురుగునీరు వెళ్లే తూరల్లో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బెల్లపు ఊట ధ్వంసం

యానాం: యానాం పోలీసులు, ముమ్మిడివరం ఎక్సైజ్ అధికారులు సరిహద్దు మడ అడవుల్లో శనివారం సంయుక్తదాడులు నిర్వహించి 16,600 లీటర్ల బెల్లపు ఊట, సారా బట్టీలు, 83 ప్లాస్టిక్ డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు సీఐ గూటం శివగణేష్ తెలిపారు. దాడుల్లో ముమ్మిడివరం ఎక్సైజ్ సీఐ నాగవల్లి, కోస్టల్ పోలీస్ ఎస్సై శేరు నూకరాజు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారన్నారు.

## ఆదివారాల్లో లాక్‌డౌన్ తొలగింపు

యానాం: కేంద్ర హోంశాఖ జారీచేసిన అన్‌లాక్-4 నిబంధనల మేరకు ఇకపై ఆదివారాల్లో ఎలాంటి లాక్‌డౌన్ అమలులో ఉండదని ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు.

06 SEP 2020 SAKSHI

# బకాయి జీతాల కోసం నిరసన

- యానాం ఆర్‌ఏవోకు వినతిపత్రం అందజేసిన ఎయిడెడ్ ఉపాధ్యాయులు

యానాం: తొమ్మిది నెలలుగా చెల్లించాల్సిన బకాయి జీతాలు తక్షణం చెల్లించాలని, అదేవిధంగా ఏడో వేతన సంఘ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఆర్‌ఏవో కార్యాలయం ఎదుట స్థానిక శారదా విద్యానికేతన్ ప్రభుత్వ ఎయిడెడ్ హైస్కూల్ టీచర్లు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుదుచ్చేరి ఎడ్యుకేషన్ యాక్ట్ 1987 ప్రకారం పుదుచ్చేరి వ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలను ఏర్పాటుచేశారని అయితే వీటిలో విధులు నిర్వహించే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి 9 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తామంతా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఏడో వేతన సంఘ సిఫార్సులను ప్రభుత్వ విద్యాసంస్థలు, అటానమస్ సంస్థలకు అమలు చేస్తున్నారని అన్నారు. గత ఆగస్టు నెలలో ఎయిడెడ్ పాఠశాలలకు సైతం అమలు చేస్తామని సీఎం నారాయణసామి అసెంబ్లీలో హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌ఏవో శివరాజ్‌మీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ వెంకటేశ్వరరావు, చింతా వెంకన్న, కందుకూరి సురేష్‌కుమార్, ఎస్‌ఎస్ సుబ్బారావు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

యానాం: మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్థానిక శారదావిద్యానికేతన్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుడు కీలకపాత్ర వహిస్తున్నాడని, సామాజిక సంస్కర్తగా ఉపాధ్యాయుడి పాత్ర అమూల్యమైనదని అన్నారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ చింతా వెంకన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాత్రికేయుడి మృతికి సంతాపం

యానాం: నియోజకవర్గానికి చెందిన పాత్రికేయుడు నేదునూరి జార్జిప్రసాద్(44) అకాల మృతికి యానాం ప్రెస్‌క్లబ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఇటీవలి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ జార్జిప్రసాద్ శుక్రవారం మృతి చెందారు. శనివారం స్థానిక మినీ సివిల్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు పాత్రికేయులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శి లంక బంగారం, సభ్యులు వెంకటేష్, అశోక్, భద్రి, రామ్ ప్రసాద్, గణేష్, శంకర్, మల్లేష్ పాల్గొన్నారు.

## లంకల్లో ఎక్సైజ్ దాడులు

యానాం: గోదావరిలోని నిర్మానుష్య లంకల్లో నిర్వహిస్తున్న సారాబట్టీలపై యానాం - ఏపీ ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. యానాం ఎస్పీ భక్తవత్సలం ఆదేశాల మేరకు యానాం సీఐ గూటం శివగణేష్, ముమ్మిడివరం ఎక్సైజ్ సీఐ నాగవల్లి ఆధ్వర్యంలో యానాం -భైరవపాలెం సరిహద్దుల్లోని లంకల్లో ఈ దాడులు జరిగాయి. ఈ సందర్భంగా 16,600 లీటర్ల బెల్లపు ఊట, 13 సారాబట్టీలను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో యానాం, ముమ్మిడివరం ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## యానాంలో 1054కు చేరిన పాజిటివ్ కేసులు

యానాం: నియోజకవర్గంలో కోవిడ్-19 పాజిటివ్ కేసుల సంఖ్య 1054 కు చేరుకున్నాయి. ఇప్పటి వరకు 30 మంది కరోనా బారిన పడి మృతి చెందగా, 174 మంది యానాం జీజీహెచ్‌లోని ఐసోలేషన్ వార్డుల్లోను, 122 మంది హోమ్ ఐసోలేషన్‌లోను చికిత్స పొందుతున్నారని, 728 మంది చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారని ఆర్‌ఏఓ శివరాజ్‌మీనా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 14,465, కారైకల్-979, మాహే-68 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

### నేడు ఆంక్షలకు మినహాయింపు

యానాం పట్టణంలో నెలలో ప్రతి ఆదివారం ఆంక్షలు విధిస్తున్నప్పటికీ కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఇకపై ఆదివారాలు ఆంక్షలకు మినహాయింపునిస్తున్నట్లు ఆర్‌ఏవో శివరాజ్ మీనా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మద్యం ధరల పట్టిక ప్రదర్శించాలి

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా కొన్ని మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మకాలు సాగిస్తున్నారని తక్షణం మద్యం షాపుల వద్ద ధరల పట్టికను ప్రదర్శించాలని పుదుచ్చేరి డిప్యూటీ కమిషనర్(ఎక్సైజ్) సుస్వత్ సురభ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే మద్యం అమ్మకాలకు సంబంధించి అన్ని మద్యం షాపుల్లో కచ్చితంగా స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్(ఎస్‌ఓపీ) పాటించాలని సూచించినట్లు వినియోగదారులకు తెలిసేవిధంగా మద్యం ధరలను సైతం ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా ఎక్సైజ్‌పోర్టల్ డాట్ పీవై డాట్ జీఓవీ డాట్ ఇన్‌లోను ధరలు జాబితాను పెట్టామని వీటిని ఉల్లంఘిస్తే 0413-2253462 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చునని, ఇచ్చిన సమాచారాన్ని రహస్యంగా ఉంచుతామన్నారు.

06 SEP 2020

ANDHRA PRABHA

## ఇంటికే వెళ్లి కరోనా పరీక్షలు

### ..మంత్రి మల్లాడి

యానాం, ప్రభన్యూస్ :

కరోనా లక్షణాలున్న వారి ఇంటికే వెళ్లి కోవిడ్ 19 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం ఆయన పుదుచ్చేరిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యానాం . పుదుచ్చేరి . మాహే, కారైకల్ ప్రాంతాల్లో నివసిస్తున్న 60 సంవత్సరాల పైబడి వయస్సు ఉన్నవారికి , 10 సంవత్సరాల లోపు ఉన్న వారికి కోవిడ్ లక్షణాలు ఉంటే వారి స్వగ హాలకే వెళ్లి కోవిడ్ పరీక్షలు నిర్వహించి తదనంతరం వారికి మెరుగైన చికిత్సను అందించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ కార్యదర్శి , కలెక్టర్ ఆరుణ్ , డవెలప్ మెంట్ కమీషనర్ అంబురుసు పర్యవేక్షించారు .

PRAJA SAKTHI

06 SEP 2020

## ఇళ్ల వద్దే కరోనా పరీక్షలు

యానాం : యానాంలో పదేళ్ల లోపు, 60 ఏళ్ల పైబడిన వారికి ఇళ్ల వద్దనే కరోనా నిర్ధారణ పరీక్షలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని పుదుచ్చేరిలో ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ వయస్కుల్లో కరోనా తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వారు బయటకి వెళ్లి నిర్ధారణ పరీక్షలు చేయించుకునే క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు.